
సమావేశంలో మాట్లాడుతున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

గవర్నర్ అధ్యక్షతన 'స్పిక్ మాకే' సలహామండలి సమావేశం

హైదరాబాద్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): స్పిక్ మాకే (సొసైటీ ఫర్ ది ప్రమోషన్ ఇండియన్ క్లాసికల్ మ్యూజిక్ అండ్ కల్చర్ యమాంగెస్ట్ యూత్) 10వ అంతర్జాతీయ సదస్సు నిమిత్తం.. సలహామండలి సమావేశం శనివారం రాజ్‌భవన్‌లో నిర్వహించారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సలహామండలి సభ్యులతో పాటు కళలు, సంస్కృతులు, విద్య, పరిపాలన రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.


సేవా కార్యక్రమాల బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, తదితరులు

మాది పీపుల్స్ ఫ్రెండ్లీ ప్రభుత్వం: డిప్యూటీ సీఎం భట్టి

రాజేంద్రనగర్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ నగరాభివృద్ధికి బడ్జెట్‌లో రూ.10 వేల కోట్లు కేటాయించామని, రాష్ట్రంలో క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి కొత్త విద్యుత్ పాలసీని ప్రభుత్వం త్వరలో తీసుకురాబోతుందని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క పేర్కొన్నారు. తమది పీపుల్స్ ఫ్రెండ్లీ ప్రభుత్వమని ఆయన అన్నారు. శనివారం నగర శివారులోని గగన్‌పహాడ్‌లోని సిటాడెల్ కన్వెన్షన్‌లో జరిగిన 30వ అంతర్జాతీయ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మహవీర్ సేవా కార్యక్రమాల పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. సామాజిక పరివర్తన కోసం ఎటువంటి లాభాపేక్ష లేకుండా మహవీర్ జైన్ సంస్థ పనిచేయడం అభినందనీయమన్నారు. తెలంగాణలో ప్రజాప్రభుత్వం మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రతి సంవత్సరం రూ.20 వేల కోట్ల వడ్డీలేని రుణాలు అందిస్తున్నామన్నారు. ఉచితంగా నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం ఏడాదికి రూ.5 వేల కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. ఢిల్లీలో విపరీతమైన కాలుష్యం నేపథ్యంలో ఆ ఇబ్బందులు నగరంలో తలెత్తకుండా క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా కాలుష్య కారకమైన పరిశ్రమలను నగరం నుంచి ఔటర్ రింగు రోడ్డు బయటకు తరలిస్తున్నట్లు తెలిపారు.


సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి

కొత్త ఏడాదిలో ఉత్సాహంగా విధులు నిర్వహించాలి


● సీపీ అవినాష్ మహంతి

హైదరాబాద్ సిటీ, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): కొత్త ఏడాదిలో అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది రెట్టించిన ఉత్సాహంతో సమర్థవంతంగా విధులు నిర్వహించి పనిచేయాలని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి సూచించారు. గచ్చిబౌలి కమిషనరేట్‌లో శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొని అధికారులు, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. కొత్త ఏడాదిలో నిర్ణయించుకున్న లక్ష్యాలను సాధించేందుకు అందరూ కలిసి పనిచేయాలన్నారు. జాయింట్ సీపీ ట్రాఫిక్ జోయల్ డేవిస్ మాట్లాడుతూ.. ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ఐటీ కారిడార్‌లో పరిమిత సిబ్బందితో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్నామని, రోడ్ల విస్తరణతో రవాణా వ్యవస్థ కొంత మెరుగుపడుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయా విభాగాల డీసీపీలు తమ పరిధిలో చేపట్టిన కార్యక్రమాల గురించి వివరించారు. కార్యక్రమంలో కమిషనరేట్ పరిధిలోని డీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలపై సర్కార్ సానుకూలం


● మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందని రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. జవహర్‌లాల్‌నెహ్రూ హౌసింగ్ సొసైటీ జర్నలిస్టుల స్థలాల కేటాయింపులపై సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలపై ఉన్నతస్థాయిలో చర్చించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాల కేటాయింపులో ఎలాంటి విధానాన్ని అనుసరించాలో చర్చలు జరుపుతున్నట్టు పేర్కొన్నారు. త్వరలో ప్రభుత్వం నుంచి సానుకూల నిర్ణయం వెలువడుతుందని ఆశిస్తున్నట్టు తెలిపారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ వీడియో జర్నలిస్ట్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు అనే వ్యత్యాసం లేకుండా అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ జారీ చేయాలని ప్రభుత్వానికి నివేది అందించినట్టు తెలిపారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరహత్‌అలీ, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి రాములు, తెలంగాణ వీడియో జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు నాగరాజు, ప్రధాన కార్యదర్శి హరీష్, యాదగిరి, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.


నందగిరిహిల్స్ పార్కు విషయంపై ఇరుపక్షాలతో మాట్లాడుతున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్

నందగిరి హిల్స్ పార్కు గురించి సమావేశం

బంజారాహిల్స్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): నందగిరిహిల్స్ బస్తీలోని హౌసింగ్ పార్కు విషయం గురించి హైడ్రా కమిషనర్ సమావేశం నిర్వహించారు. శనివారం గురుబ్రహ్మనగర్ బుద్ధభవన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో చర్చించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మామిడి నర్సింగరావు, బస్తీ కమిటీ సభ్యులు గోపాల్‌నాయక్, రాంచందర్, రవినాయక్, మోహన్‌నాయక్, నందగిరి సొసైటీ సభ్యులు బసవరాజ్, ఎంఎం రెడ్డి పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఇరుపక్షాల అభిప్రాయాలు తెలుసుకుని, వారి నుంచి ధ్రువపత్రాలు తీసుకున్న అనంతరం హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఇక్కడ ఉన్న 2 ఎకరాల స్థలంలోని 272 ఇళ్లు, ఫెన్సింగ్ పార్కు ప్రాంతాలను కాపాడేందుకు నివేదిక తయారుచేసి ప్రభుత్వానికి పంపుతానని హామీ ఇచ్చారు.


కేసీఆర్‌తో బీఆర్ఎస్ నాయకులు

'అందరికీ అమ్మ' పుస్తకాన్ని ఆవిష్కరించిన కేసీఆర్

హైదరాబాద్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ తెలంగాణ తల్లిపై రాసిన 'అందరికీ అమ్మ' పుస్తకాన్ని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆవిష్కరించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పలువురు బీఆర్ఎస్ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు శనివారం కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కేసీఆర్‌ను కలిసిన వారిలో మాజీ మంత్రులు జగదీశ్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్సీలు తాతా మధు, ఎంసీ కోటిరెడ్డితో పాటు పలువురు జడ్పీ చైర్మన్లు ఉన్నారు.

నగర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

● మేయర్ గద్వాల్ విజయలక్ష్మి
● ఎమ్మెల్యే దానం నాగేందర్‌తో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన

బంజారాహిల్స్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): నగర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. శనివారం రూ.3.45 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన వివిధ పనులకు మేయర్ విజయలక్ష్మి, స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నగర ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందించేందుకు నగర పాలక సంస్థ నిరంతరం కృషి చేస్తుందన్నారు. తాజ్‌కృష్ణ జంక్షన్‌లో ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు రూ.11.5 లక్షలతో, జీవీకే మాల్ ఎదురుగా రూ.12.75 లక్షలతో పూర్తి చేసిన జంక్షన్ పనులను, రూ.25 లక్షల వ్యయంతో చేపట్టిన జవహర్‌నగర్ పార్కులో ఓపెన్ ఎయిర్ మినీ థియేటర్‌ను ప్రారంభించారు. కేబీఆర్ పార్కు జంక్షన్, నందినగర్ రోడ్ నెం:14, బంజారాహిల్స్ రోడ్ నెం:14 తదితర చోట్ల అభివృద్ధి పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ.. నగరంలో మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం ఇస్తుందన్నారు. హెచ్‌సీటీ


అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే దానం నాగేందర్

ద్వారా నగరంలో ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో అండర్‌పాస్‌లు, ఫ్లైఓవర్‌లను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, డిప్యూటీ కమిషనర్ ప్రశాంతి, ఎస్ఈ రత్నాకర్, కార్పొరేటర్ మన్నె కవిత తదితరులు పాల్గొన్నారు.

పక్కా ఇళ్ల పేరుతో డబ్బులు వసూలు

● సొంత పార్టీ నేతలపై కాంగ్రెస్ నేత విశాల్ సుధాం ఆరోపణ

బేగంపేట, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): పేదలకు పక్కా ఇళ్లను నిర్మించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని తీసుకొచ్చిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత విశాల్ సుధాం అన్నారు. అయితే కొందరు పార్టీ నేతలు, సర్వే అధికారులు ఇళ్ల సర్వే సమయంలో పేదల నుంచి డబ్బులు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని, అలాంటి వారిపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. సర్వే సిబ్బందితో కుమ్మక్కైన కొందరు పార్టీ నేతలు ఇళ్లు మంజూరు చేయిస్తామంటూ పేదలను ప్రలోభ పెడుతున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని, ఈ విషయాన్ని ఉన్నతాధికారులతో పాటు సనత్‌నగర్ పార్టీ ఇన్‌చార్జి కోట నీలిమ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. డబ్బులు డిమాండ్ చేస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు.

గిరిజనులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

● షెడ్యూల్డ్ ట్రైబ్స్ జేఏసీ డిమాండ్

పంజాగుట్ట, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో గిరిజనులకు ఇచ్చిన 16 హామీలలో ఒక్కటి కూడా నెరవేర్చలేదని షెడ్యూల్డ్ ట్రైబ్స్ జేఏసీ పేర్కొంది. గిరిజన సంక్షేమ శాఖను ప్రక్షాళన చేసి బలోపేతం చేయాలని, లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని జేఏసీ నాయకులు హెచ్చరించారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ గిరిజన సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.ధర్మ నాయక్, ఆర్.శ్రీరామ్ నాయక్, తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం అధ్యక్షుడు



సమావేశంలో అభివాదం చేస్తున్న షెడ్యూల్డ్ ట్రైబ్స్ జేఏసీ నాయకులు

లోకిని రాజు తదితరులు మాట్లాడారు. బడ్జెట్లో గిరిజ సంక్షేమానికి నిధులు కేటాయించినా.. వాటిని విడుదల చేయడంలో ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తోందని వారు మండిపడ్డారు. గిరిజన మంత్రి, ఎమ్మెల్యేలతో ఏర్పాటు చేయాల్సిన ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్‌ను ఇంతవరకు నియమించలేదన్నారు. అశోక్ నాయక్, కె.రవి కుమార్ పాల్గొన్నారు.

ధర్మం అంటే అందరినీ సమదృష్టితో చూడటమే

● గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

పంజాగుట్ట, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): సనతాన ధర్మం అంటే ఎప్పటికప్పుడు తమలోని విజ్ఞానాన్ని పెంపొందించుకుంటూ కాలంతో పాటు ధర్మాన్ని ఆచరించడమేనని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. అమరవాణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం రాజ్‌భవన్ సంస్కృతి కమ్యూనిటీహాలులో భాగ్యనగర్ భారతీయ సాంస్కృతిక సమ్మేళనం 2024-25 జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరిలో భగవంతుడు ఉన్నాడని, అదేవిధంగా అన్నిచోట్లా భగవంతుడు ఉన్నాడనే భావన భారతీయ సంస్కృతిలోనే మిళితమై ఉందన్నారు. చాలా మంది ధర్మం అంటే మతం మాత్రమేననే అపోహలో ఉన్నారని.. ధర్మం అంటే అన్ని మతాలను, కులాలను, వర్గాలను సమదృష్టితో చూస్తూ వారందరినీ ప్రగతిలో భాగస్వాములను చేయడమేనన్నారు. చంద్రుడిపైకి వెళ్లడం నేర్చుకున్నాం కానీ ఐకమత్యంతో అందరూ కలిసి జీవించే విషయాన్ని మాత్రం ఇంకా పూర్తిస్థాయిలో నేర్చుకోలేదని ఆయన పేర్కొన్నారు. నిర్వాహకులు పీయూఎస్ వర్మ, అమరవాణి


అమరవాణి ఫౌండేషన్ ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తదితరులు

ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ మదన్ మహరాజ్ గోసావి, పద్మశ్రీ అవార్డు గ్రహీత స్వామి చిత్తా మహరాజ్ పాల్గొన్నారు.

'స్థానిక ఎన్నికల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి'

పంజాగుట్ట, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): తక్షణమే ఎస్సీ వర్గీకరణ చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేయాలని వక్తలు డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ సంఘీభావ కమిటీ ప్రతినిధి పృథ్వీరాజ్ యాదవ్ అధ్యక్షతన శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో వర్గీకరణకు మద్దతుగా జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో బీసీ, ప్రజాస్వామిక మేధావులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఏపీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ మాట్లాడుతూ.. దేశాన్ని తప్పుదోవ పట్టించేది మనువాద శక్తులేనన్నారు. మాల మాదిగల జనాభా లెక్కలు తీసి రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వానికి సూచించారు. మాదిగలది న్యాయమైన డిమాండ్ అని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షురాలు విమలక్క అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకులాభరణం


సమావేశంలో మాట్లాడుతున్న జస్టిస్ బి.చంద్రకుమార్

కృష్ణమోహన్‌రావు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ, ప్రొఫెసర్ పీఎల్ విశ్వేశ్వరరావు, లలిత, దేవల్ల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ పాలిత రాష్ట్రాలలో వర్గీకరణ చేపట్టాలి

కేంద్ర ప్రభుత్వ సర్వీసెస్‌లో, బీజేపీ పాలిత రాష్ట్రాలలో ఎస్సీ వర్గీకరణ చేయాలని వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ ఎం.సుదర్శన్ డిమాండ్ చేశారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జేఏసీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. దేశంలో మొదటిసారిగా 1975లో పంజాబ్‌లో ఎస్సీ వర్గీకరణ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. బిహార్, పశ్చిమ బెంగాల్‌లోనూ వర్గీకరణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.


అమరవాణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం రాజ్‌భవన్ సంస్కృతి కమ్యూనిటీహాలులో జరిగిన భాగ్యనగర్ భారతీయ సాంస్కృతిక సమ్మేళనం 2024-25లో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో వెంగళరావునగర్ నలంద విద్యాసంస్థల చైర్మన్ మంతెన శ్రీనివాస్‌రాజు, డైరెక్టర్ సూర్యనారాయణ కశ్యప్‌వర్మ

- వెంగళరావునగర్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి)


రహ్మత్‌నగర్ వినాయక్‌నగర్‌లో జరుగుతున్న పైప్‌లైన్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సీఎన్ రెడ్డి

- యూసుఫ్‌గూడ, జనవరి 4 (ఆంధ్రజ్యోతి)

దుర్గం చెరువులో ఎల్లారెడ్డిగూడ మహిళ మృతదేహం

పంజాగుట్ట, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిగూడలో అదృశ్యమైన మహిళ దుర్గం చెరువులో శవమై తేలింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్లారెడ్డిగూడలో ఉంటున్న దుర్గామాధవి(54) ఈ నెల 2న తాను సూసైడ్ చేసుకుంటున్నట్లు సెల్ఫీ వీడియో తీసి ఇంటి నుంచి వెళ్లిపోయింది. ఆమె భర్త పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ నెల 3న స్థానికులకు చెరువులో మృతదేహం కనిపించడంతో మాదాపూర్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. విషయం తెలుసుకున్న పంజాగుట్ట పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని వారికి అప్పగించారు. ఆత్మహత్యకు గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.



సమావేశంలో పాల్గొన్న మత గురువులు

పిల్లలను ధార్మిక చింతనతో పెంచాలి

ఖైరతాబాద్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): మాదకద్రవ్యాలను నివారించాల్సిన బాధ్యత మత గురువులపై ఉందని పలువురు పేర్కొన్నారు. లక్డీకాపూల్‌లోని అశోక హోటల్‌లో ధార్మిక జనమోర్చా నేషనల్ కన్వీనర్ డా. సలీమ్ ఆధ్వర్యంలో 'మాదక ద్రవ్యాల ముప్పును అరికట్టటంలో మత గురువుల పాత్ర' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిల్లలను ధార్మిక చింతనతో, నైతిక విలువలతో పెంచాలన్నారు. చిలుకూరి బాలాజీ టెంపుల్ పండితులు లక్ష్మీనర్సింహులు మాట్లాడుతూ.. పిల్లలకు బాల్యం నుంచే భక్తి భావాలను అలవర్చాలని, తద్వారా పెద్దయ్యాక మత్తుకు దూరంగా ఉంటారన్నారు. తల్లిదండ్రులు పిల్లలతో స్నేహంగా మెలగాలని సూచించారు. నార్కోటిక్స్ డీఎస్పీ సుబ్బిరామిరెడ్డి మాట్లాడుతూ.. స్కూళ్లు, కాలేజీల్లో డ్రగ్స్ కల్చర్ ఆందోళన కలిగించే విషయమని, అందరూ దీనిపై దృష్టి పెడితేనే అరికట్టటం సాధ్యమన్నారు.

ప్రమాదవశాత్తు మెడకు తాడు బిగుసుకొని బాలుడి మృతి

బోరబండ, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): అన్నదమ్ములు సరదాగా ఆడుకుంటుండగా బాలుడి మెడకు తాడు బిగుసుకొని మృతిచెందిన ఘటన బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. ఎస్ఐ నాగుల్‌మీరా తెలిపిన వివరాల ప్రకారం.. బోరబండ బంజారానగర్‌కు చెందిన తౌఫిక్ పాషా, రహేనా బేగం కుమారుడు ముదాసిర్(13) తాండూర్‌లోని మదర్సాలో చదువుకుంటున్నాడు. సెలవులతో ఇంటికి వచ్చిన ముదాసిర్ సోదరుడితో కలిసి ఆడుకుంటున్నాడు. ప్రమాదవశాత్తు మెడకు తాడు బిగుసుకోవడంతో ఊపిరి ఆడక మృతి చెందాడు. తల్లి రహేనా బేగం ఫిర్యాదు మేరకు బోరబండ పోలీసులు కేసు నమోదు చేశారు.


ఆనంద్‌కుమార్‌ను సన్మానిస్తున్న యూనియన్ నాయకులు, విద్యుత్ ఉద్యోగులు

విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

ఎర్రగడ్డ, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలంగాణ పవర్ ఎంప్లాయీస్ యూనియన్ 1535 సెంట్రల్ కమిటీ ఉపాధ్యక్షుడు ఆనంద్‌కుమార్ అన్నారు. సెంట్రల్ కమిటీ ఉపాధ్యక్షులుగా నియమితులైన ఆయన్ను శనివారం యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కల్లెం శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు బండారి నాగేష్, చెన్నం శైలజ, డి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలి

ఎర్రగడ్డ, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా శామ్యూల్ రతన్ రాజు నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం ఎంపీ ఎం.అనిల్ కుమార్ యాదవ్ నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ మైనార్టీ విభాగం చైర్మన్ మొహమ్మద్ మోసిన్ ఖురేషీ మాట్లాడుతూ.. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల స్థాయిలో సభ్యులను నియమిస్తున్నట్లు తెలిపారు. పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.


నియామకపత్రం అందజేస్తున్న ఎంపీ అనిల్‌కుమార్

బస్తీల అభివృద్ధికి కమిటీ సభ్యులు కృషి చేయాలి

ఎర్రగడ్డ, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): బస్తీల అభివృద్ధికి కమిటీల సభ్యులు కృషి చేయాలని హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ చైర్మన్ కె.ఉపేందర్ రెడ్డి సూచించారు. ఎర్రగడ్డ డివిజన్ బి.శంకర్‌లాల్ నగర్‌లోని నల్లపోచమ్మ దేవాలయ కమిటీ సభ్యులు శనివారం ఉపేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బస్తీల అభివృద్ధికి తన సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నూతన కమిటీ ముఖ్య సలహాదారులు డి.రామచందర్, నవీన్ కుమార్ యాదవ్, సలహాదారులు ఎస్.గోపి, శ్రీరామ్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీసీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

● కాంగ్రెస్ పార్టీ నేత కాసుల మహేష్‌గౌడ్

బోరబండ, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అధికారం కోల్పోయాక బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు బీసీల సమస్యలు గుర్తొచ్చాయని బీసీ సంఘం నగర ప్రధాన కార్యదర్శి కాసుల మహేష్‌గౌడ్ విమర్శించారు. శనివారం బోరబండలో విలేకరులతో ఆయన మాట్లాడారు. బీసీల సంక్షేమానికి ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.2,971.32 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. గీత కార్మికులకు కాటమయ్య రక్షణ పేరుతో రూ.400 కోట్లు కేటాయించి గౌడ కుటుంబాలకు అండగా నిలిచిందన్నారు. జ్యోతిరావు పూలే గురుకుల విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలను 40శాతం పెంచిందని, బీసీ గురుకులాల్లో 5,136 టీచర్ పోస్టులను భర్తీ చేసి నాణ్యమైన విద్యనందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.


కాసుల మహేష్





ఆంధ్రజ్యోతి | ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి | ఎం.డి. రఫీక్ : 99854 00084, జి.అంజయ్య: 9985921364

అంగన్‌వాడీ.. అమ్మఒడి

● చిన్నారులు, బాలింతలు, గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ ● క్రమం తప్పకుండా పౌష్టికాహారం సరఫరా


చిన్నారులకు భోజనం వడ్డిస్తున్న అంగన్‌వాడీ టీచర్

రాంగోపాల్‌పేట్, జనవరి4 (ఆంధ్రజ్యోతి): చిన్నారులు, బాలింతలు, గర్భిణులలో నెలకొంటున్న పోషకాల లోపాలను గుర్తించి భవిష్యత్తులో వారిలో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం పౌష్టికాహారాన్ని అందిస్తోంది. దీనికై ప్రభుత్వ ప్రాథమిక కేంద్రాలలో పనిచేసే ఏఎన్‌ఎంల ద్వారా పోషకాహారలోపం ఎదుర్కొంటున్న గర్భిణులను గుర్తించగా, వారి వివరాల ద్వారా అంగన్‌వాడీ సిబ్బందితో వారి ఇంటికి వెళ్లి గర్భం దాల్చిన నాటి నుండి ప్రసవం అయ్యేవరకు ఎలాంటి పోషకాహారం తీసుకోవాలి, ఎలాంటి జాగ్రత్తలు పాటించాలనే విషయంపై అంగన్‌వాడి సిబ్బంది నిపుణులతో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. అంగన్‌వాడి టీచర్లు, సిబ్బంది ఇంటింటికీ తిరుగుతూ వారితో పాటు తక్కువ బరువుతో జన్మించిన నవజాత శిశువుల వివరాలను సేకరించి వారికి పోషకాహార నియమాలపై అవగాహన కల్పిస్తారు. పాటు అవసరమైన వారికి అవసరమైన సూచనలు చేస్తూ శిశుమరణాలను కట్టడిచేస్తున్నారు. కేంద్రంలో సమయానుసారం బాలింతలకు సీమంతాలను నిర్వహిస్తూ కుటుంబాలలో పెద్దదిక్కు లేని లోటును పూరిస్తున్నారు.

రాంగోపాల్‌పేట్ డివిజన్ పరిధిలో..

రాంగోపాల్‌పేట్ డివిజన్ పరిధిలో గైదీన్ బాగ్, వెంగళరావు నగర్, అంబేద్కర్ నగర్, విక్టోరియా రాణిగంజ్‌లలో మొత్తం నాలుగు అంగన్‌వాడి కేంద్రాలు ఉన్నాయి. కాగా గైదీన్ బాగ్ కేంద్రంలో ఓ టీచర్ ఓ ఆయా ఉండగా వెంగళరావునగర్ కేంద్రం, విక్టోరియా రాణిగంజ్‌లలో కేవలం టీచర్లు మాత్రమే ఉండగా ఆయాలు లేరు. అంబేద్కర్ నగర్ కేంద్రంలో ఆయా మాత్రమే ఉండి అన్ని తానై చూసుకుంటోంది. ఈ నాలుగు కేంద్రాలలో 53 మంది గర్భిణులు, 13 మంది బాలింతలు, 313 మంది 6 నెలల నుండి మూడేళ్ల మధ్య (టేక్ హోమ్ రేషన్) ఉన్న చిన్నారులు, 133 మంది 3 సంవత్సరాల నుండి 6 సంవత్సరాల వయస్సు గల వారు అందులో 17 మంది తక్కువ బరువు గల చిన్నారులు ఉన్నారు. కాగా తక్కువ బరువు కలిగిన చిన్నారులకు ప్రత్యేకంగా తయారుచేసిన బాలామృతాన్ని అందజేస్తున్నారు.

అంగన్‌వాడీలలో ఇచ్చే పోషకాహారం

గర్భిణులు, బాలింతలకు ప్రతిరోజు 150 గ్రాముల అన్నం, 30 గ్రాముల పప్పు, 16 గ్రాముల నూనె, 200 ఎంఎల్ పాలు, ఒక గుడ్డు, సాంబారు, పెరుగును అందిస్తున్నారు. 6 నెలల నుండి 3 సంవత్సరాల పిల్లలకు, నెలకు బాలామృతం మూడు కేజీలు, 16 గుడ్లు అందిస్తుండగా తక్కువ బరువు కలిగిన చిన్నారులకు ప్రత్యేకంగా పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు. 3 నుండి 6 సంవత్సరాల పిల్లలకు 75 గ్రాముల అన్నం, 15 గ్రాముల పప్పు, 5 గ్రాముల నూనె, ఒక గుడ్డు, 20 గ్రాముల కుర్‌కురే ఇస్తున్నారు.

బాలామృతం ఇస్తున్నాం..



అంగన్‌వాడీ కేంద్రాలలో ఇచ్చే బాలమృతంలో బీ12, బీ2, బీ1, ఏ విటమిన్, ఐరన్ కాల్షియం వంటి ఎన్నో పోషక విలువలు గల అమోఘమైన జీవామృతం. చిన్నారులకు నచ్చజెప్పి సెంటర్‌కు రప్పించి బాలామృతంతో పాటు గుడ్లు, పోషక విలువలతో కూడిన పదార్థాలతో వండి ఆహారాన్ని అందిస్తున్నాం. త్వరగా జీర్ణమయ్యే బాలామృతాన్ని క్రమం తప్పకుండా వాడాలి.

- రమ, వెంగళరావునగర్, అంగన్‌వాడి టీచర్

టీచర్ తల్లిలా చూసుకుంటారు..



అంగన్‌వాడీ కేంద్రంలో సమయానుసారం మా పాపను వదిలి పెడతా. కేంద్రంలో మా పాపను టీచర్ తల్లిలా చూసుకుంటూ, విద్యాబుద్ధులను నేర్పిస్తారు.ఇంతేకాక టైం టు టైం పాపకు ఆహారం తినిపిస్తుంది.

- ఈశ్వరీ, బాబు, తల్లి

బాలామృతం ఔషధంలా పనిచేస్తుంది



గుడ్లు, బాలామృతం సమయానుసారం మాకు అందిస్తున్నారు. కేంద్రానికి గుడ్లు తదితర ఆహార పదార్థాలు మా ఇంటి ముందు నుంచే వస్తుంటాయి. వాటిని మరుసటి రోజే మాకు అందజేస్తారు. అందులో బాలామృతం ఔషధంలా పనిచేస్తుంది.

- సౌందర్య, బాబు తల్లి


సమావేశంలో మాట్లాడుతున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

గవర్నర్ అధ్యక్షతన ‘స్పిక్ మాకే’ సలహామండలి సమావేశం

హైదరాబాద్, జనవరి 4(ఆంధ్రజ్యోతి): స్పిక్ మాకే (సొసైటీ ఫర్ ది ప్రమోషన్ ఇండియన్ క్లాసికల్ మ్యూజిక్ అండ్ కల్చర్ యమాంగెస్ట్ యూత్) 10వ అంతర్జాతీయ సదస్సు నిమిత్తం.. సలహామండలి సమావేశం శనివారం రాజ్‌భవన్‌లో నిర్వహించారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సలహామండలి సభ్యులతో పాటు కళలు, సంస్కృతులు, విద్య, పరిపాలన రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.


సేవా కార్యక్రమాల బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి మల్లు విక్రమార్క, తదితరులు

మాది పీపుల్స్ ఫ్రెండ్లీ ప్రభుత్వం: డిప్యూటీ సీఎం భట్టి

రాజేంద్రనగర్, జనవరి4(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ నగరాభివృద్ధికి పదివేల కోట్లు బడ్జెట్‌లో కేటాయించామని, రాష్ట్రంలో క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి కొత్త విద్యుత్ పాలసీని రాష్ట్ర ప్రభుత్వం త్వరలో తీసుకురాబోతుందని భట్టి మల్లు విక్రమార్క పేర్కొన్నారు. మాది పీపుల్స్ ఫ్రెండ్లీ ప్రభుత్వమని గుర్తు చేశారు. శనివారం నగర శివారులోని గగన్‌పహడ్‌లోని సిటాడెల్ కన్వెన్షన్‌లో జరిగిన 30వ అంతర్జాతీయ సదస్సుకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మహవీర్ సేవ కార్యక్రమాలను పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. సామాజిక పరివర్తన కోసం ఎటువంటి లాభాపేక్ష లేకుండా మహవీర్ జైన్ సంస్థ పనిచేయడం అభినందనీయమన్నారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం కూడా మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రతి సంవత్సరం రూ.20 వేల కోట్ల వడ్డీలేని రుణాలు అందిస్తున్నామన్నారు. ఉచితంగా నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం ఏడాదికి రూ. 5వేల కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. ఢిల్లీలో విపరీతమైన కాలుష్యం నేపథ్యంలో.. ఆ ఇబ్బందులు నగరంలో తలెత్తకుండ క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా కాలుష్య కారకమైన పరిశ్రమలను హైదరాబాద్ నగరం నుంచి ఔటర్ రింగు రోడ్డు బయటకు తరలిస్తున్నామని తెలిపారు.


సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి

కొత్త ఏడాదిలో ఉత్సాహంగా విధులు నిర్వహించాలి

● సీపీ అవినాష్ మహంతి

హైదరాబాద్ సిటీ, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): కొత్త ఏడాదిలో అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది రెట్టించిన ఉత్సాహంతో సమర్థవంతంగా విధులు నిర్వహించి పనిచేయాలని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి సూచించారు. గచ్చిబౌలి కమిషనరేట్‌లో శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొని అధికారులు, సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. కొత్త ఏడాదిలో నిర్ణయించుకున్న లక్ష్యాలను సాధించేందుకు అందరూ కలిసి పనిచేయాలన్నారు. జాయింట్ సీపీ ట్రాఫిక్ జోయల్ డేవిస్ మాట్లాడుతూ ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ఐటీ కారిడార్‌లో పరిమిత సిబ్బందితో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్నామని, రోడ్ల విస్తరణతో రవాణా వ్యవస్థ కొంత మెరుగుపడుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయా విభాగాల డీసీపీలు తమ పరిధిలో చేపట్టిన కార్యక్రమాల గురించి వివరించారు. కార్యక్రమంలో కమిషనరేట్ పరిధిలోని డీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్‌లు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలపై సర్కార్ సానుకూలం

● మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

హైదరాబాద్,జనవరి4 (ఆంధ్రజ్యోతి): జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందని రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. జవహర్‌లాల్‌నెహ్రూ హౌజింగ్ సొసైటీ జర్నలిస్టుల స్థలాల కేటాయింపులపై సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలపై ఉన్నతస్థాయిలో చర్చించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలు జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాల కేటాయింపులో ఎలాంటి విధానాన్ని అనుసరించాలో చర్చలు జరుపుతున్నట్టు పేర్కొన్నారు. త్వరలో ప్రభుత్వం నుంచి సానుకూల నిర్ణయం వెలువడుతుందని ఆశిస్తున్నట్టు తెలిపారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు అనే వ్యత్యాసం లేకుండా అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ జారీ చేయాలని ప్రభుత్వానికి నివేదిక సమర్పించినట్టు తెలిపారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్‌అలీ, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి రాములు, తెలంగాణ వీడియో జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు నాగరాజు, ప్రధాన కార్యదర్శి హరీష్, యాదగిరి, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.


నందగిరిహిల్స్ పార్క్ విషయంపై ఇరుపక్షాలతో మాట్లాడుతున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్

నందగిరి హిల్స్ పార్క్ గురించి సమావేశం

బంజారాహిల్స్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): నందగిరిహిల్స్ బస్తీలోని హౌజింగ్ పార్క్ విషయం గురించి హైడ్రా కమిషనర్ సమావేశం నిర్వహించారు. శనివారం గురుబ్రహ్మనగర్ బుద్ధభవన్ హాల్‌లో పార్టీ నాయకులతో చర్చించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మామిడి నర్సింగరావు, బస్తీ కమిటీ సభ్యులు గోపాల్‌నాయక్, రాంచందర్, రవినాయక్, మోహన్‌నాయక్, నందగిరి సొసైటీ సభ్యులు బసవరాజ్, ఎంఎం రెడ్డి పాల్గొని అభిప్రాయాలను తెలిపారు. ఇరుపక్షాల అభిప్రాయాలు తెలుసుకుని, వారి నుంచి ధ్రువపత్రాలు తీసుకున్న అనంతరం హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఇక్కడ ఉన్న 2 ఎకరాల స్థలంలోని 272 ఇళ్లు, ఫెన్సింగ్ పార్కు ప్రాంతాలు కాపాడేందుకు నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి పంపుతానని హామీ ఇచ్చారు.


కేసీఆర్‌తో బీఆర్ఎస్ నాయకులు

అందరికీ అమ్మ పుస్తకాన్ని ఆవిష్కరించిన కేసీఆర్

హైదరాబాద్, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ తెలంగాణ తల్లిపై రాసిన ‘అందరికీ అమ్మ పుస్తకాన్ని’ బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆవిష్కరించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పలువురు బీఆర్ఎస్ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు శనివారం కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కేసీఆర్‌ను కలిసిన వారిలో మాజీ మంత్రులు జగదీశ్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్సీలు తాతామధు, ఎంసీ కోటిరెడ్డితో పాటు పలువురు జడ్పీ చైర్మన్లు ఉన్నారు.

మాణికేశ్వర్‌నగర్‌లో ఆస్పత్రిని నిర్మించండి

మంత్రి పొన్నం ప్రభాకర్‌కు బస్తీవాసుల వినతి


మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రం ఇస్తున్న బస్తీవాసులు

తార్నాక, జనవరి 4 (ఆంధ్రజ్యోతి) : మాణికేశ్వర్ నగర్‌లో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని మాణికేశ్వర్ నగర్ బస్తీవాసులు శనివారం బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఆయన కార్యాలయంలో కలిసి వినతిప్రతం అందజేశారు. ఈ సందర్భంగా బస్తీవాసులు మాట్లాడుతూ, కొన్ని సంవత్సరాలుగా మాణికేశ్వర్‌నగర్ బస్తీవాసులకు ఆస్పత్రి అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని, ఇదే విషయాన్ని గత ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళినా సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాణికేశ్వర్ నగర్ బస్తీవాసులు లాజరస్, ఆముల శ్రీనివాస్, వరికుప్పల రవి, గండికోట వెంకటేశ్, లింగయ్య, అశోక్, నర్సింహ, వెంకటేశ్, ముత్యయ్య తదితరులు పాల్గొన్నారు.


డ్రగ్ అవేర్‌నెస్ కార్యక్రమంలో పాల్గొన్న ఏసీపీ జైపాల్‌రెడ్డి

మత్తు పదార్థాలతో భవిష్యత్ నాశనం: ఏసీపీ

బౌద్ధనగర్, జనవరి4(ఆంధ్రజ్యోతి): మాదక ద్రవ్యాలు, మత్తుపదార్థాల వలన ఉజ్వల భవిష్యత్ నాశనమవుతుందని చిలకలగూడ డివిజన్ ఏసీపీ జైపాల్‌రెడ్డి అన్నారు. సీతాఫల్‌మండి శ్రీసాయివిద్యావికాస్ కళాశాలలో శనివారం ఈస్ట్‌జోన్ సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ ప్రాముఖ్యత, డ్రగ్ అవేర్‌నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీతో పాటు రైల్వే డిగ్రీకాలేజీ మాజీ అధ్యాపకుడు పి.మోహన్‌రావు ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు. భారత రాజ్యాంగ విశిష్టత, హక్కులు, బాధ్యతలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మద్యం, డ్రగ్స్, సిగరెట్ వంటి మత్తుపదార్థాలు, మాదక ద్రవ్యాలకు అలవాటుపడవద్దని యువకులకు సూచించారు. పలు అంశాలపై వారికి అవగాహన కల్పించి వారి సందేశాలను నివృత్తి చేశారు. డ్రగ్స్ వినియోగించమని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

చైనా మాంజా విక్రయిస్తున్న ఇద్దరు అరెస్ట్

తిరుమలగిరి జనవరి 4(ఆంధ్రజ్యోతి): చైనా మాంజను విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను తిరుమలగిరి పోలీసులు అరెస్ట్ చేశారు. ఇన్‌స్పెక్టర్ నాగరాజు సూచనల మేరకు ఎస్సై ప్రశాంత్ వివరాల ప్రకారం.. తిరుమలగిరికి చెందిన సయ్యద్ ఫజల్(44), రాజు(20)లు ఆర్టీసీ కాలనీలో పతంగుల షాప్‌ను ఏర్పాటు చేసుకుని విక్రయిస్తున్నారు. దీంతోపాటు నిషేధి త చైనా మాంజను కూడా దొంగచాటుగా విక్రయిస్తున్నారు. సమాచారం మేరకు పోలీసులు పతంగుల షాప్‌ను తనిఖీ చేయగా రూ.40వేల విలువ చేసే మాంజా లభ్యమైంది. పోలీసులు స్వాధీనం చేసుకుని, సీజ్‌చేసి, వారిపై కేసు నమోదు చేశారు. నిషేధిత చైనా మాంజాను కొన్నా, అమ్మినా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఇన్‌స్పెక్టర్ నాగరాజు నిర్వాహకులకు హెచ్చరించారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో పొరపాట్లు రావొద్దు

అధికారులను ఆదేశించిన డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతశోభన్ రెడ్డి


అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తున్న డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతశోభన్ రెడ్డి, తదితరులు

తార్నాక, జనవరి 4 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో ఎటువంటి అవకతవకలకు అవకాశం లేకుండా అర్హులైన లబ్దిదారులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లను కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శనివారం డిప్యూటీ మేయర్ తార్నాకలోని తన క్యాంపు కార్యాలయంలో జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో సుమారు 10 లక్షల మంది ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు చేసుకున్నారని, ఇప్పటికే రెవెన్యూ, జీహెచ్ఎంసీ ఉద్యోగులు ఇంటింటా వివరాలు సేకరిస్తున్నారని తెలిపారు. సర్వే ఈనెల 10 వరకు కొనసాగుతుందని, అర్హులు వివరాలను తెలపాలని సూచించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ హేమలత, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

కవితకు బీసీలపై ఇప్పుడెందుకో ప్రేమ : రాజేశ్వరి



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ రజక సెల్ రాష్ట్ర కన్వీనర్ మల్లేశ్వరపు రాజేశ్వరి

సికింద్రాబాద్, జనవరి4(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో ఎమ్మెల్సీ కవితకు బీసీలు గుర్తుకు రాలేదని కానీ అధికారం కోల్పోయాక బీసీల గురించి మాట్లాడటం చూస్తే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని బీజేపీ రజక సెల్ రాష్ట్ర కన్వీనర్ మల్లేశ్వరపు రాజేశ్వరి విమర్శించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎంతమంది బీసీలకు క్యాబినెట్‌లో చోటు కల్పించారని ఆమె ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పడిన పదేళ్ల పాటు శాసనసభకు రెండుసార్లు సాధారణ ఎన్నికలు జరిగితే బీసీలకు టికెట్లు ఎన్ని కేటాయించారో ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు. తెలంగాణ ప్రజల్లో అత్యధికంగా బీసీలున్నారని గమనించిన కవిత రానున్న రోజుల్లో బీసీలదే అధికారమని గమనించి వెలమకులస్తులను బీసీల్లో చేర్చాలని డిమాండ్ చేయడం సిగ్గుచేటన్నారు. ఈ సమావేశంలో సరోజ, అనిత తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే పద్మారావును కలిసిన దళిత సిల్ట్ వెహికిల్స్ ఓనర్స్ అసోసియేషన్ బృందం

‘దళితబంధు’తో కల సాకారం: మామిడి

అడ్డగుట్ట, జనవరి 4 (ఆంధ్రజ్యోతి) : దళిత బంధు పథకం.. దళిత సిల్ట్ వెహికిల్స్ యజమానుల కల సాకారం అయిందని ఆ సంస్థ అధ్యక్షుడు మామిడి శ్రీనివాస్‌రావుసంతోషం వ్యక్తం చేశారు. ఈ పథకం ఏడాది పూర్తయిన సందర్భంగా దళిత సిల్ట్ వెహికల్స్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు శనివారం సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావును కలిసి శాలువ కప్పి సత్కారం చేసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దళితులకు న్యాయం చేసిన ఘనత ఎమ్మెల్యే పద్మారావుకు దక్కిందన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో అసోసియేషన్ ప్రతినిధులు వడ్లూరి రమేష్, ప్రధాన కార్యదర్శి రాంచందర్, నగేష్, కిరణ్, మల్లేష్‌లు ఉన్నారు.





‘సర్కార్’ మ్యాజిక్.. అదుర్స్

హరిహరకళాభవన్, జనవరి4 (ఆంధ్రజ్యోతి): ఖాళీ డబ్బాలోంచి పువ్వులు, గాలిలో నుండి పావురాలు, మనిషిని ముక్కలుగా కోయడం వంటి అంశాలతో పోరుష్ చంద్ర సర్కార్ మ్యాజిక్ సంభ్రమాశ్చర్యాలకి గురిచేసింది. మనిషిని ముక్కలుగా కత్తితో కోయడం అంశానికి ఆహూతులు కరతాళధ్వనులు చేశారు. వాటర్ ఇండియా నీటిని పొదుపు సందేశంతో సాగింది. సికింద్రాబాద్ హరిహరకళాభవన్‌లో శనివారం సర్కార్ మ్యాజిక్ షో నిర్వహించారు. సర్కార్ మాట్లాడుతూ, ఏడు సంవత్సరాల క్రితం నగరానికి వచ్చానని, జనవరి 19 వరకు ప్రతి శని, ఆదివారాల్లో మధ్యాహ్నం 2, రాత్రి 7గంటలకి సంక్రాంతి పండుగ రోజుల్లో ప్రత్యేక ప్రదర్శనలకి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

నేడు సికింద్రాబాద్‌లో

‘ఆంధ్రజ్యోతి’ ముత్యాల ముగ్గుల పోటీ

సికింద్రాబాద్, జనవరి4(ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని ‘ఏబీఎన్- ఆంధ్రజ్యోతి’ నిర్వహిస్తున్న సంతూర్ ముత్యాల ముగ్గుల పోటీలు గార్డెనింగ్ పార్టనర్ క్రాఫ్టవారి ఫర్‌ఫెక్ట్.. ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్ వారి సెల్సియా (ట్రెండీ మహిళల ఇన్నర్‌వేర్) భాగస్వామ్యంతో ఆదివారం సికింద్రాబాద్ మారేడుపల్లి షెన్వాయ్ మున్సిపల్ గ్రౌండ్స్‌లో జరుగుతాయి. ఉదయం 9గంటలకు ఈ ముగ్గుల పోటీలు ప్రారంభం అవుతాయి. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.6వేలు, రెండో బహుమతి రూ.4వేలు, మూడో బహుమతి రూ.3వేలుఅందజేయబడతాయి. పోటీల్లో పాల్గొనేవారు ఈ ఫోన్ నెంబర్లలో 99854 11024, 9014532199, 9000044454 సంప్రదించగలరు.

హ్యాపీ న్యూ ఇయర్ సీఎం సార్


నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి శనివారం సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

- తార్నాక, ఆంధ్రజ్యోతి


దక్షిణమధ్య రైల్వే జనరల్‌మేనేజర్ అరుణ్ కుమార్‌జైన్ చేతుల మీదుగా విశిష్ట రైల్ సేవ పురస్కారం అందుకుంటున్న హరి కిషోర్

హరి కిషోర్‌కు విశిష్ట రైల్ సేవా పురస్కారం

హైదరాబాద్ సిటీ, జనవరి 4 (ఆంధ్రజ్యోతి) : సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో సీనియర్ కమర్షియల్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న కె.హరికిషోర్ విశిష్ట రైల్ సేవా పురస్కారం 2024 అందుకున్నారు. సికింద్రాబాద్ బోయిగూడ రైల్ కళారంగ్‌లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్‌జైన్ ద్వారా ఆయన ఈ అవార్డు స్వీకరించారు. రైళ్లలో టికెట్ల చెకింగ్ నిర్వహణకు, రైల్ మదద్ ఫిర్యాదుల పరిష్కారాలు నిర్వహించారు. 2023లో టిక్కెట్ తనిఖీల్లో జోన్‌కు రూ. 216.63 కోట్ల ఆదాయం రావడంలో కీలకపాత్ర పోషించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో టికెట్ చెకింగ్‌తో సాధించిన రూ. 220 కోట్ల ఆదాయం దక్షిణ మధ్య రైల్వే చరిత్రలో అత్యుత్తమ సంపాదనగా నమోదుచేయబడింది.


సికింద్రాబాద్‌లోని తాడ్‌బంద్ హనుమాన్ ఆలయ ప్రసాదంలో బొద్దింక

ఆలయ ప్రసాదంలో బొద్దిక

బోయినపల్లి, జనవరి 4(ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సరంలో మొదటి శనివారం కావడంతో సికింద్రాబాద్‌లోని తాడ్‌బంద్ హనుమాన్ ఆలయానికి భక్తులు అధికసంఖ్యలో వచ్చారు. ఈ సందర్భంగా దేవాలయంలో కొనుగోలు చేసిన ప్రసాదంలో ఓ భక్తుడికి బొద్దింక రావడంతో ఈ విషయం ఆలయ పరిసరాల్లో తీవ్ర కలకలం సృష్టించింది. విషయాన్ని సదరు భక్తుడు ఆలయ ఈఓ దృష్టికి తేగా, ఆయన నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చినట్లు తెలిసింది. దీంతో భక్తుడు సోషల్ మీడియా ద్వారా ఈ విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తున్నట్లు సమాచారం. ఈ విషయమై ఆలయ ఈఓను వివరణ కోరగా, అంశం తన దృష్టికి రాలేదన్నారు.

ఆలయ ఈవో వివరణ

పొరపాటు ఎక్కడ జరిగిందో అర్థంకావడం లేదు. దీనిపై తనకు సమాచారం లేదని బొద్దింకలు పోవడానికి మందు కొట్టిస్తున్నాం. దీనిపై విచారణ చేపడుతామని తెలిపారు.

కేకుల్లో ఆల్కహాల్!

అడ్డగుట్ట, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): ఎక్సైజ్ శాఖ అనుమతి లేకుండా కేకుల తయారీలో ఆల్కహాల్ (రమ్)ను ఉపయోగించడంతో పాటు నెలల పాటు నిల్వచేసిన నాసిరకం పదార్థాలతో కేకులను తయారు చేస్తున్నారంటూ సికింద్రాబాద్ సమీపంలోని కార్ఖానా ప్రాంతంలో ఉన్న వాక్స్ బేకరీ యజమానికి ఫుడ్ సేఫ్టీ అధికారులు నోటీసులుజారీచేశారు. శనివారం అధికారులు ఆకస్మికంగా వాక్స్ బేకరీలో తనిఖీలు నిర్వహించారు. బేకరీలో బూజు పట్టిన ప్లమ్ కేకులు, కేకుల తయారీ కోసం ఉపయోగిస్తున్న ఆల్కహాల్, డ్రైఫ్రూట్స్ గుజ్జును మురికి డ్రమ్ముల్లో నిల్వ ఉంచడం, అపరిశుభ్రమైన పరిసరాల్లో బేకరీ పదార్థాలను తయారు చేస్తున్నట్లు తనిఖీలతో వెల్లడైంది. బేకరీలో విక్రయిస్తున్న వాటికి ఎలాంటి లేబుళ్లు లేకపోవడంపైనా అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బేకరీ యజమానికి నోటీసులు జారీ చేశారు.

ఆంధ్రజ్యోతి | ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి | ఎం.డి. రఫీక్ : 99854 00084, జి.అంజయ్య: 9985921364